## సమతుల ఆహారమే ఆరోగ్య రహస్యం ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.



కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్ప్రభుత్వ జూనియర్ కాలేజ్ యర్రగుంట్ల ఎన్.ఎస్.ఎస్ యూనిట్%-%2 ఆధ్వర్యంలో జరుగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు కార్యక్రమాలు శాంతి నగర్ కాలనీలో ఉత్సాహంగా కొనసాగాయి. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కనపర్తి త్రివిక్రమ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి, వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యం అనేది సంపద కంటే గొప్పది. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఈ సందేశాన్ని ప్రజల గుండెల్లో నాటాలని" పిలుపునిచ్చారు. అనంతరంప్రత్యేక అతిథిగా విచ్చేసిన డా. శ్రీనాథ రెడ్డి సమతుల ఆహార ప్రాముఖ్యతను శాస్త్రీయ రీతిలో వివరించారు. మన ఆహారంలో కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమపాళ్లలో ఉండాలి. అంతేకాక, శరీరానికి తగిన నీరు, ఫైబర్ కూడా అవసరం. ఈ అంశాలు ప్రతి ఒక్కరి దైనందిన జీవనశైలిలో భాగం కావాలి" అన్నారు. అలాగే, వాలంటీర్లకు సిపిఆర్ (కార్డీఓ పిల్మనరీ రెసుసైటేషన్) ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రాణాలను రక్షించవచ్చో చూపించారు. ఈ కార్యక్రమం వాలంటీర్లలో విశేష ఆసక్తిని కలిగించింది. కళాశాల అధ్యాపకులు ఏకో నారాయణ (చరిత్ర), సంటెప్ప (అర్థశాస్త్రం), నరహరి (వాణిజ్యం), రమణ నాయక్ (జూవాలజీ) వాలంటీర్లలో సేవా స్ఫూర్తిని రగిలించేలా ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. వారు గ్రామీణ ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడం ద్వారా సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచించారు. వాలంటీర్లు స్థానికంగా లభించే ధాన్యాలు, ఆకుకూరలు, మిల్లెట్లు, పప్పులు, గింజలు, పండ్లు మొదలైన వాటితో తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువల ఆహార పదార్థాలు తయారు చేసే పద్ధతులను ప్రదర్శించి, గ్రామస్తులను ఆకట్టుకున్నారు. తరువాత, వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమై, సమతుల ఆహారం, శుభ్రత, ఆరోగ్య రక్షణ గురించి చర్చించారు. గ్రామస్తులకు సమతుల ఆహారమే ఆరోగ్య రహస్యం అనే శీర్షికతో రూపొందించిన ప్రచార పత్రికలు పంపిణీ చేశారు. శిబిరంలో వాలంటీర్లు ఆరోగ్యం కోసం సద్వ్యవహారం పోషకాహారమే శక్తి ఆధారం ప్రతి వంటలో పోషణ ఉండాలి' వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఆరోగ్య అవగాహనపై పాటలు, నృత్యాలు, చిన్న నాటికలతో శిబిరానికి ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చారు. మొత్తం కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ యూనిట్%-%2 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ వి. నాగమహేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు సమాజానికి అద్దం. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం మనందరి బాధ్యత" అని అన్నారు. ఈ సందర్భంలోనే ఈ దేశానికి ఇనుప కండరాలు ఉక్కు నరాలు మరియు దృఢ సంకల్పం కలిగిన యువత కావాలి అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు చేశారు. శాంతి నగర్ ప్రజలు వాలంటీర్ల సేవాభావాన్ని మెచ్చుకున్నారు. గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ జరగాలని కోరుకున్నారు.

## జీఎస్టీని తగ్గించామని చెప్పుకోవడానికి ఇంత ఆర్భాటం అవసరమా

**మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**



కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో :దేశ ప్రజల పైన 8 సంవత్సరాలుగ జీఎస్టి పేరుతో పన్నుల భారం వేసి ఇప్పుడు తగ్గించామని ఆర్భాటాలు చేయడం అవసరమా అని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో సుధాకర బాబు మాట్లాడుతూ నిన్న జరిగిన మోడీ సభ ప్రభుత్వ సభనా? మూడు పార్టీల రాజకీయ సభనా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ సభకు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేదిక మీదకు ఎలా వచ్చారని ప్రభుత్వ బహిరంగ సభలకు రాజకీయ పార్టీలకు స్థానం లేదని దానికి సమాధానం చెప్పాలని, అధికార యంత్రాంగం ప్రజా సమస్యలు వదిలి పది రోజులుగా సభ పైనే నిమగ్నమయ్యారని విద్యార్థుల స్కూళ్ల, కాలేజీల బస్సులను అధికారులు హ్యాండోవర్ చేసుకొని స్కూల్లు, కాలేజీలు నడపకుండా బస్సులను సభకు తీసుకున్నారని, నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఇలాంటి బహిరంగ సభలు ఎప్పుడూ చూడలేదని ఇంత అధికార దుర్వినియోగానికి పాల్పడటం చూడలేదని, దాదాపు 500 కోట్లు ఖర్చు పెట్టారని ఇంత చేసి దళిత విద్యార్థిని పొట్టన పెట్టుకున్నారని స్కూలు కాలేజీలు నడిపింటే పదవ తరగతి విద్యార్థి ప్రమాదంలో మరణించేవాడు కాదని స్కూలుకు వెళ్లేవాడని వారికి ఒక్కడే కుమారుడని ఆ కుటుంబానికి ఎంత పరిహారం ఇచ్చిన కడుపుకోత తీర్చలేనిదని జిమ్మిక్కులతో పాలన సాగించలేరని డబ్బులు ఇచ్చి జనాలను రప్పించుకోవడం పెద్ద సమస్య కాదని ప్రజలకు జరిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పాలని ప్రాణ నష్టానికి విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ మా కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి వస్తున్నారంటే ప్రాజెక్టులు పూర్తి చేస్తారని, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తారని రాయలసీమ ప్రజలు ఆశపడ్డారని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చి ఎటువంటి హామీలు ఇవ్వకుండా జీఎస్టీ పైనే ప్రచారం చేసి సన్మానాలు చేయించుకుని వెళ్లిపోయారని 400 కోట్లు ఖర్చు చేసే బదులు వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ఆ నిధులు కేటాయించి ఉంటే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని జిలాని భాష అభిప్రాయపడ్డారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ స్కూలు ఉంటే ఆ పిల్లవాడు చనిపోయేవాడు కాదని ఆ పిల్లవాడు దళిత కుటుంబంలో జన్మించారని పిల్లవాడు ఉన్నత చదువులు చదివేవాడని వారికి ఒక్కడే కుమారుడని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నామని ప్రమాదంలో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ 50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం, రెండు ఎకరాల పొలము, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అనంతరత్నం డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మునగాలపాడుకు వెళ్లి చనిపోయిన విద్యార్థి భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబానికి తమప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఎస్సి బజారన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాద్రి పాషా, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, ఏ త్యాగరాజు మొదలగువారు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు బిజెపితోనే సమన్యాయం.

ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్అన్ని వర్గాల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం కోరుకుంటున్న తరుణంలో తరతరాలుగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగగలదనిజమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. బీజేపీ, జగన్కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే అపోహలు ఉన్నాయని, అవన్నీ పటపంచాలు చేసే విధంగా సభ జరిగిందన్నారు. జగన్ దరిద్రం వల్ల అప్పుల ఉబిలో కురుకుపోగా, వాటి నుంచి బయటపడేందుకు అనేక సంస్కరణలు తెస్తున్నామన్నారు. సూపర్ సిక్స్, సూపర్ సేవింగ్స్తో జగన్కు సూపర్ చెక్ పెట్టబోతున్నామని, వైసీపీ అధినేత అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏపీకి పరిశ్రమలు రాబోతుండగా, వైజాగ్లో గూగుల్ కాస్టీ సెంటర్ రాబోతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సుందర్ పిచ్చాయితో మాట్లాడారని, బీజేపీ పార్టీ మరింత బలపడాలన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కాంక్షించే ప్రభుత్వమన్నారు. కొప్పర్తి పారిశ్రామిక ప్రగతిపథంలో పయనించనుందని, ఉక్కు పరిశ్రమకు 3500ఎకరాల భూమిని కేటాయించి నిధులను మంజూరు కూడా చెయ్యడం జరిగిందన్నారు.

## భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేయాలి

■ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులసంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి డిమాండ్



కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్ భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలురైతులను గుర్తించి వారికి విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. కౌలు రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం స్వాగతిస్తుందని, భూ యజమానులకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చినట్లుగానే కౌలు రైతుల కూడా ఇవ్వాలని గతంలోనే సంఘం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరటం జరిగిందన్నారు. వెబ్ ల్యాండ్ ఆధారంగా కౌలు రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయని, నిన్న 16వ తేదీన సచివాలయంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ,రెవెన్యూ,ఉద్యాన తదితర కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు వెల్లడించారు. గతంలో వెబ్ లాండ్లో నమోద్కైన భూమి ఆధారంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వాస్తవంగా పంటలు పండిస్తున్న కౌలు రైతులను నిర్లక్ష్యం చేసి భూ యజమానులు సూచించిన వారికే కౌలు గుర్తింపు కార్డులు జారీ చేశారని విమర్శించారు. గుర్తింపు కార్డులు పొందిన వారికే విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తామని ప్రభుత్వం ఆలోచన చేస్తే మాత్రం వాస్తవ కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. దేవాదాయ ,ధర్మాదాయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారందరిని కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వాస్తవంగా పంటలు పండిస్తున్న కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ కావడం లేదని ఇటీవల కాలంలో సంఘం నిర్వహించిన సర్వేలో తేలిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏం చేయలేక చేతులు ఎత్తి వేసింది. అందువల్లనే కౌలురైతులకు పంట రుణాలు అందటం లేదు. ఇప్పుడు కూడా మురిపించి, మరిపించి కౌలు రైతులకు అన్యాయం చేయరాదని వారు విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు మేలు చెయ్యాలని ఉద్దేశంతో గతంలో తీసుకొచ్చిన చట్టాలు, పథకాలన్నీ భూ యజమానుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కౌలురైతులను గాలికి వదిలేశారు. కౌలురైతులకు అన్యాయం చేయరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే భూ యజమానులు ఒప్పుకోవటం లేదని "చావు కబురు చల్లగా చెప్పి" తప్పించుకున్నారు. చట్టాన్ని మారుస్తామని చెప్పారు. చివరికి ప్రభుత్వ నేతలే మారిపోయారన్నారు " మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటడం" లేదనే సామెతగా ఉన్నదన్నారు. పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో పంటలు పండిస్తున్న కౌలురైతులను గుర్తించి వారికే విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేసి "అన్నదాత సుఖీభవ పథకం" "పంట రుణాలు" ఉచిత పంటల బీమా ఇన్ పుట్స్ సబ్సిడీలు,తదితర వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా,శాఖలకు సంబంధించిన పథకాలను అందే విధంగా కృషి చేయాలని ఎ.కాటమయ్య పి.జమలయ్యలు డిమాండ్ చేశారు.

## భద్రత నియమావళి పాటించాలి.



ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్ చింతూరు అక్టోబర్ 17 వుదయం న్యూస్: దీపావళి పండుగ సమీపిస్తున్న సందర్భంలో పటాకుల విక్రయ దుకాణాలు స్థాపించుకునే వ్యాపారులు కింది భద్రతా నియమాలు మరియు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించలని ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు .ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ప్రతి వ్యాపారి మరియు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అని అన్నారు. వ్యాపారులు పాటించవలసిన భద్రతా నియమాలు పటాకుల విక్రయం కోసం ఫైర్ సర్వీస్ మరియు రెవెన్యూ శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి. అని అదేవిధంగా
గాలి సులభంగా ప్రవహించే తెరిచిన ప్రదేశంలో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేయాలి అని తెలిపారు పాఠశాలలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వంటి ప్రదేశాలకు దుకాణాలు దూరంగా ఉండాలి.ప్రతి షాప్ వద్ద అగ్నిమాపక పరికరాలు, ఇసుక బస్తాలు, నీటి బిందెలు తప్పనిసరిగా ఉంచాలి.అని వ్యాపారస్తులకు సూచించారు.దుకాణంలో ధూమపానం, వెలిగించిన దీపాలు, తెరిచిన అగ్ని వనరులు పూర్తిగా నిషేధించబడతాయి.విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా ఉండాలిబీ తాత్కాలిక వైర్లు వాడరాదు.రాత్రి పూట విక్రయం చేయాలంటే స్థానిక అధికారుల అనుమతి తప్పనిసరి.పటాకుల నిల్వ పరిమిత పరిమాణంలో మాత్రమే ఉంచాలిబీ అధిక నిల్వలు ప్రమాదకరం. ప్రతి షాప్ ముందు ధూమపానం చేయరాదు బోర్డు ప్రదర్శించాలి. ఎటువంటి ప్రమాదం జరిగినా వెంటనే అగ్నిమాపక శాఖ మరియు పోలీసు శాఖలకు సమాచారం ఇవ్వాలి.పటాకులు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న షాపుల నుంచే కొనుగోలు చేయాలి.పిల్లలు పటాకులు వెలిగించేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి.పటాకులు వేసేటప్పుడు నీటి బకెట్ లేదా ఇసుక దగ్గర ఉంచుకోవాలి.ఉపయోగించిన పటాకులను మళ్లీ వెలిగించకండి.భద్రతను కాపాడుతూ సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోండి. ప్రజల భద్రత మన అందరి బాధ్యత.
పటాకుల వ్యాపారులు మరియు వినియోగదారులు పై సూచనలను కచ్చితంగా పాటించి సురక్షితంగా దీపావళిని జరుపు కోవాలని వారు తెలిపారు.

## టిడిపిలో కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది.

**కార్పొరేటర్ సుబ్బారెడ్డి, నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్**




కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్ టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందే తప్ప కోవర్టులకు ఉండదని టీడీపీ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, పార్టీ నగర కమిటీ అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత వారు టీడీపీ పేరు చెప్పుకుంటూ వైసీపీ నేతలతో కలిసి ఉన్న ఫోటోలను ఆవిష్కరించారు. ముస్లిం మైనార్టీకి చెందిన మన్సూర్ అలీఖాన్కు పదవి లభించిందంటే సంతోషించాల్సిందిపోయి విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న కారణంగా పదవులు వస్తాయన్న విషయాన్ని విస్మరిచడం తగదన్నారు. సాధారణంగా పార్టీ అభ్యున్నతికి పాటుపడే వారి వివరాలను పదవుల కోసం ఎమ్మెల్యే కార్యాలయం నుంచి వెళతాయన్నారు. అంతేకాకుండా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ అనుమతులతోనే పదవులు వస్తాయన్నారు. పగలు ఒక పార్టీతో, రాత్రి ఒక పార్టీలో తిరుగుతూ తమపై బురద చల్లేందుకే ఇలాంటి చర్యలు చేపడుతున్నారన్నారు. అలాంటి వారి గురించి తాము మాట్లాడాల్సి రావడం విచారకరమన్నారు. ప్రతి అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుందని, ఎవరికి పదవులు ఇవ్వాలో, ఎవరికి ఎక్కడ పెట్టాలో పార్టీ పెద్దలు చూసుకుంటారని వారు వివరించారు. పార్టీలో చిన్నచిన్నసమస్యలు సహజమని, వాటిని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే మాధవీరెడ్డిలు పరిష్కరిస్తారన్నారు. కడప నియోజకవర్గ నేతలు అందరూ కలిసి మెలిసి పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు శిలాస్, వలిశ గాండ్ల సుబ్బరాయుడు, యూనస్, పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్



కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో: జి.కబర్ధి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఐదు లక్షల చెక్కు విద్యుత్ శాఖ వారు అందజేశారు.



కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో :కర్నూలు పట్టణం మునుగల పాడు గ్రామం లో విద్యుత్ శాఖ మాత్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు లోతేటి శివ శంకర్ ఐఏఎస్ సిఎండి ఏపీ ఎస్పీడీసీఎల్, తిరుపతి వారు స్పందించి నిన్నటి ప్రధాని సభకు వెళ్లే మార్గంలో దురదృష్టవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మరణించిన కర్నూలు మండలం మునగాలపాడు గ్రామస్థుడైన మద్దిలేటి కుమారుడు ఎం అర్జున్ పార్థీవ దేహానికి విద్యుత్ శాఖ తరపున నివాళులర్పించడం జరిగినది తరువాత వారి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున 5 లక్షల రూపాయల పరిహారమును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కనిగిరి ఎమ్మెల్యే ఎం ఉగ్ర నరసింహారెడ్డి , ఆర్ ప్రదీప్ కుమార్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు వారి సిబ్బంది పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.

## ఏయిడెడ్ పాఠశాలల టీచర్ల పదోన్నతి పై సమగ్రమైన విచారణ చేయాలి




: విద్యార్థి సంఘాల డిమాండ్ కడప అక్టోబర్ 12 వుదయం న్యూస్

ప్రభుత్వం చే గుర్తింపు పొంది నడపబడుతున్న ఏయిడెడ్ పాఠశాలలోని యాజమాన్యం గతం లో తమకున్న అధికారాలను అడ్డం పెట్టుకొని అనధికారిక అన్ - ఏయిడెడ్ టీచర్లను హెచ్ఎంలుగా నియమించుకుని అవినీతికి తెరలేపారని,అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న లు ఆరోపించారు. శుక్రవారం కడప నగరంలోని ఏ ఐ ఎస్ బి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూగత ఆర్జెడి జోన్ పరిధిలోని వివిధ ఏయిడెడ్ పాఠశాలల్లో టీచర్లుగా పనిచేస్తున్న అర్హత గల ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులుగా, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని కానీ ఆ ఉత్తర్వులను అమలుపరచకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు వాపోయారు. అన్ ఏయిడెడ్ సిబ్బంది హెచ్ఎంలుగా ఉండటం వల్ల పాఠశాలలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, విద్యాశాఖ నియమ నిబంధనలను తుంగలోకి దిక్కుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన జీవోలను అమలుపరచకుండా ఆర్జెడి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. ఆర్డర్ కాపీలను, కంప్లైంట్స్ లను దాచిపెట్టడం, మధ్యాహ్న భోజనంలో దోచుకోవడం మాత్రమే తమ పనిగా ఏయిడెడ్ యాజమాన్యం పనిచేస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు గత విద్యాశాఖ అధికారులు ఇచ్చిన జీవోలను అమలు చేస్తూ ఏయిడెడ్ పాఠశాలలో సీనియర్లుగా పనిచేస్తున్న వారికి హెచ్ఎంలుగా ప్రమోషన్ లు ఇవ్వాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

# ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం.



జగ్గంపేట. అక్టోబరు17.వుదయం న్యూస్. కాకినాడ జిల్లా,జగ్గంపేటనియోజకవర్గం. జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారిని ఎ.శ్రీ వల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చునితెలిపారు.ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు,పోటాష్ 600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది.చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలొత్రిన్ 2ఎం ఎల్ / లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5ఎం.ఎల్. / లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియచేసారు. మామిడిలో తేనెమంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు



హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట అక్టోబర్ 17మనంన్యూస్. జగ్గంపేట, స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతా వందనాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, బుర్రి సత్తిబాబు, కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, జనపరెడ్డి సుబ్బారావు, అనుకూల శ్రీకాంత్, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు, బో ది రెడ్ల సుబ్బారావు తూము కుమార్, గోవింద నాయుడు, పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, య సీఎం అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్రం సర్వేకు ఏం సమాధానం చెబుతారు ఇన్ఫోసిస్ మూర్తిపై సీఎం సిద్ధరామయ్య



కర్ణాటకలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేపై ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్ నారాయణ మూర్తి దంపతులకు కొన్ని అపోహలు ఉన్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఇది వెనకబడిన వర్గాల సర్వే అనే అభిప్రాయంతో వాళ్లు ఉన్నారని చెప్పారు. ఈ సర్వేను నారాయణమూర్తి దంపతులు తిరస్కరిస్తూ.. తమది వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబం కాదని, ఈ సమీక్షలో పాల్గొనటం వల్ల కమిషన్‌కు, ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని వివరణ ఇవ్వడంపై సీఎం ఇలా మాట్లాడారు."ఇది వెనకబడిన తరగతుల సర్వే కాదు. ఏడు కోట్ల జనాభా సర్వే అని 20 సార్లు చెప్పాం. వాళ్లు ఏది కావాలంటే అది రాసుకోనివ్వండి. ఈ సర్వే దేని గురించి అనేది ప్రజలు అర్థం చేసుకోవాలి. వాళ్లు (నారాయణమూర్తి దంపతులు) అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆర్థికంగా వెనకబడిన మహిళలకు నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు.క్యాన్సరే గెలిచింది.. ఇదే నా చివరి దీపావళి: నెటిజన్ పోస్ట్ వైరల్అయితే, ఈ పథకాల్లో అగ్రవర్ణ మహిళలు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న మహిళలు లేరా? అని సీఎం ప్రశ్నించారు. ఈ సర్వేపై మంత్రులు అనేకసార్లు స్పష్టమైన ప్రకటనలు చేసినప్పటికీ వారికి అపోహలు తొలగిపోలేదన్నారు. ఇప్పుడు కేంద్రం కూడా కుల గణనతో ముందుకు వస్తోందని, అప్పుడు వాళ్లు (మూర్తి దంపతులు) ఏం సమాధానం చెబుతారని అన్నారు. వాళ్ల దగ్గర తప్పుడు సమాచారం ఉందని భావిస్తున్నానని చెప్పారు.ఆర్ఎస్ఎస్ గురించి కాదు..రాష్ట్రంలో నాయకత్వం మారే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయని అడిగిన ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. మార్పు అనేది విప్లవం కాదన్నారు. సందర్భం లేకుండా ఎప్పుడూ ఇటువంటి వాదనలు వస్తూనే ఉంటాయని, వాటిని పట్టించుకోవద్దన్నారు. ఇక ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, కాలేజీల్లో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను నిషేధిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సీఎం సమర్థించారు. ఇది ఆర్ఎస్ఎస్ సంస్థ గురించి కాదని, ఇటువంటివి నిర్వహించుకోవాలంటే ఏ సంస్థ అయినా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

# అమ్మాయిలూ.. మేక వన్నె పులులతో జాగ్రత్త

సామాజిక మాధ్యమాల్లో లైకులు, ఫాలోవర్ల మోజులో పడి రోజుకో రీల్ లెక్కన పోస్టు చేస్తుంటాం. ఫొటోలకైతే అసలు లెక్కేలేదు. ఎదుటి వ్యక్తితో కనీస పరిచయం లేకున్నా స్నేహితుల జాబితాలో చేర్చుకుంటాం. ఆ తర్వాత అవే ఫొటోలను నగ్నంగా మార్చేస్తారు. అడిగినంత డబ్బివ్వాలని లేకపోతే సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తామని బెదిరిస్తారు. సామాజిక మాధ్యమాల్లో స్నేహితుల తరహాలో నటిస్తూ దోచేస్తున్నారు. మహిళల పేరుతో ఖాతాలు సృష్టిస్తున్న నేరగాళ్లు.. ఇన్‌స్టాగ్రామ్‌లో యువతులకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపిస్తున్నారు. పొరపాటున స్నేహితుల జాబితాలో చేరిస్తే అసలు మోసం మొదలుపెడుతున్నారు. యువతులు నిజమేనని వ్యక్తిగత ఫొటోలు పంపినప్పుడు.. వాటిని నగ్నంగా మార్చి బెదిరింపులకు పాల్పడుతున్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిద్దాం రండి



కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఈనెల 19న ఆదివారం ఉదయం 10 గంటలకు బీసీ భవన్ లో కడప జిల్లా పౌర సమాజం ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని ప్రముఖ లాయర్ ఏ సంపత్ కుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ డాక్టర్ మల్లెల భాస్కర్ ఐలు నాయకులు సుబ్రహ్మణ్యం సిపిఐ సిపిఎం నగర కార్యదర్శులు ఎన్ వెంకట శివ, రామ్మోహన్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని అత్యంత దయనీయంగా మారుస్తూ దేశంలో అత్యున్నతమైన న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం వెనుక మతోన్మాదుల ఆలోచన దృక్పథంతోనే జరిగిందన్నారు మధ్యప్రదేశ్ లోని ఖజురహో విష్ణు దేవాలయంలో విగ్రహం పునర్ ప్రతిష్ట చేయాలన్న అంశంపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విన్నపానికి తిరస్కరణకు గురై సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాకేష్ కుమార్ అనే 70 సంవత్సరాల వృద్ధ లాయరు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన బిఆర్ గవాయి గారి పైన షూ తో దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు ఖజురహో ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదకు సంబంధించదనదని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం మార్పు చేర్పులకు సాధ్యపడదని పరిపాలన పరమైన తిరస్కరణకు గురైనటువంటి ఈ విషయంపై న్యాయస్థానం పరిష్కారం చూపడం సాధ్యం కాదన్న అంశాన్ని వక్రీకరించి పక్క ప్రణాళికతో మతఉన్మాదంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం రాజ్యాంగం పైన న్యాయ వ్యవస్థ పైన ప్రజాస్వామ్యం పైన ప్రజల గొంతుక పైన దాడి చేసినట్లే అవుతుందని తెలిపారు.దశాబ్ద కాలంగా దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రభుత్వ సంస్థల పైన పరిపాలన శాఖ పైన వ్యవస్థలన్నిటి పైన ఫోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిజం పైన దాడి చేసే విధానం విష సంస్కృతి పాలకవర్గాలు తీసుకురావడం దుర్మార్గమన్నారు స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేయాలన్న ఆలోచనతో వ్యవహరిస్తున్నాయని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాక్యాలను ప్రేరేపిస్తూ సమాజంలో ప్రజల మధ్య వైశ్యామ్యాలను సృష్టిస్తూ ఆద్యం పోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు న్యాయస్థానాన్ని అపహాస్యం చేసే విధంగా సమాజాన్ని అంతటికి ఒక హెచ్చరికను జారీ చేసే ధోరణితో మతఉన్మాదంతో పెట్రేగిపోతున్న మూకలతో దాడి చేయి స్తున్నారని తెలిపారు భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో ప్రజలను చైతన్యం సమయత్వం చేయాలన్న ఆలోచనతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ మరియు జన విజ్ఞాన వేదిక ఫౌండర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి ముఖ్యమైన వక్తలుగా పాల్గొని ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు కావున జిల్లాలోని విద్యావంతులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాతంత్ర శక్తులు అభ్యుదయ కాముకలు ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని మోడీ రాకతో కర్నూలుకు దేశ వ్యాప్తంగా గుర్తింపు

- ♦ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి టీజీ భరత్
- ♦ సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ సభపై కర్నూలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం



కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో :భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అందరి చూపు కర్నూలుపై ఉంటుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ నగరంలోని ఎం.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాగేశ్వర రావు యాదవ్, జనసేన నాయకుడు అర్షద్, బీజేపీ నాయకుడు సూర్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. సభకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేదలకు లాభం కలుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్ గా చేస్తున్నామని చెప్పారు. ప్రధాని రాకతో కర్నూలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నారు. పెట్టుబడిదారులు ఇక్కడికి తరలివస్తారని అన్నారు. ఇందుకు నాయకులు అందరూ సహకరించాలని.. సభను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జివిస్టి సంస్కరణల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని చెప్పారు. 16వ తేదీన జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంట్లో పండుగ అనుకొని ప్రతి ఒక్కరూ సభకు తరలి రావాలని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వంలో కర్నూలుకు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పరిశ్రమలు వస్తాయని తెలిపారు. యువత ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా ఇక్కడే ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జీఎస్టీ సభకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్టోబర్ 19న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల జనవరి కోటా విడుదల

తిరుమల: భక్తుల సౌకర్యార్థం వచ్చే ఏడాది జనవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లను ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందినవారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను ఈనెల 23న ఉదయం పది 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా కూడా 23 మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్ అందుబాటులో ఉండనుంది. శ్రీవాని ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవారి ఆర్జిత, దర్శన టికెట్లనూ సవఝుర్ష్ఘుఋఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో బాగంగా మొక్కలు నాటిన ఆర్టీడి విద్యార్థులు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి)

స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో 50 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను హైస్కూల్ విద్యార్థులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జరగాలంటే తప్పకుండా మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత మనమందరం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి విజయ్ కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కళాశాల ఎస్ఎస్ వాలంటీర్స్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాలీలు మరియు వీల్ చైర్ విరాళం



కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కీ.శే. రాజ వర్ధన్ రెడ్డి 47వ జయంతి సందర్భంగా కోడుమూరు శాసనసభ సభ్యులు బొగ్గుల దస్తగిరి విష్ణు సేన వారి ఆధ్వర్యంలో ఆసుపత్రికి నాలుగు ట్రాలీలు మరియు ఒక వీల్ చైర్‌ను విరాళంగా అందజేశారు. అలాగే పేద రోగులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ం సామాజిక సేవలో భాగంగా వైద్య సేవలకు తోడ్పడుతున్న విష్ణు సేన సిబ్బందికి మరియు కోడుమూరు ఎమ్మెల్యే.బొగ్గుల దస్తగిరి ఆసుపత్రి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, హాస్పిటల్ హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, టిడిపి కార్యకర్తలు, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల నుండి కోట్లు కొట్టేసిన జ్యోతి ఫుడ్స్



మాకు న్యాయం చేయండి బాధితుల ఆవేదన ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి) శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జక్కా పెద్దన్న జ్యోతి ఫుడ్స్ పేరుతో విస్తృత ప్రచారం చేశారని తెలిపారు. తన సంస్థ లో పెట్టుబడి పెడితే తమకు భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారని, ఆ మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మొదట్లో కొంత వడ్డీ చెల్లించారని తెలిపారు. కాగా లక్షల రూపాయల పెట్టుబడి పెట్టిన తర్వాత ఆయన పరారయ్యారని వివరించారు. ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన లక్ష్మి, చిలకలూరిపేట కు చెందిన శ్రీనివాసరావు, నందలూరు కు చెందిన శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఓ సి గ్రాండ్ ఫినాలే



ఆర్ అండ్ డి హెడ్ భారతి కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్ఉమ్మడి కడపజిల్లాలోని పలు నారాయణ విద్యా సంస్థల ఎంఓసీ గ్రాండ్ ఫైనల్ సీజన్%-%6 కడప నగరంలోని హరిత హెూటల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్అండ్‌డీ హెడ్ భారతి, యోగి వేమన యూనివర్శిటీ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ దాము అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ జీవితంలో బాల్యం అందమైన దశ అన్నారు. ఈ సమయంలో భాషా నైపుణ్యం, సృజనాత్మకత, సంభాషణ, ప్రతిభను అభివృద్ధి చేయడం భవిష్యత్తు విజయానికి పునాది వేస్తుందన్నారు. నారాయణ విద్యా సంస్థల్లోఅత్యుత్తమ విద్యాబోధనతోపాటు ఇలాంటి ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిస్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చిన్నప్పటి నుంచే స్టేజ్ ఫియర్ లేకుండా పోవడంతో వారిలోని జ్ఞానాన్ని చాటుకునే మహత్తర అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్తులోఉన్నత స్థానాలకు చేరుకునేందుకు చిన్నప్పుడే బీజం పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యాయ నిర్ణేతలుగా సారధి, వశాల్య వ్యవహారించి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్స్ గీత, కల్పన వ్యాఖ్యానం ఆద్యంతం ఆకట్టుకుంది.